# వాస్తవం డెయిలీ.కామ్


ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఆదివారం 30.08.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చుకుంటాం



7లో..

# బీఆర్ఎస్ హయాంలో చెరువుల చెర

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని చెరువులు పూర్తి నిర్లక్ష్యానికి గురయ్యాయని, చాలా చెరువులు ఆక్రమణల పాలయ్యాయని తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఆక్షేపించింది. చెరువుల శిఖం భూముల్లోనే లే-అవుట్లు వేసిన దౌర్భాగ్యకర పరిస్థితి ఏర్పడిందని పేర్కొంది. చెరువుల పరిరక్షణకు ప్రత్యేకంగా చిన్న నీటి పారుదల చట్టాన్ని రూపొందించాలని సర్కారుకు సిఫార్సు చేసింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి, సభ్యులు రాములునాయక్, గోపాల్ రెడ్డి, గంగాధర్, భవానీరెడ్డి బృందం నివేదికను అందజేసింది.

- పరిరక్షణకు చట్టాలు తేవాలి
- చిన్న నీటి పారుదల వ్యవస్థను ఏర్పాటు చేయాలి
- డబ్ల్యూయూఏలకు నీటి పన్ను వసూలు చేసే అధికారమివ్వాలి
- రైతు కమిషన్ సిఫార్సులు
- కేంద్రం నుంచి నిధులు రాబట్టాలి
- సీఎం రేవంత్‌కు నివేదిక అందజేత

**రాష్ట్రవ్యాప్తంగా 44,170 చెరువులు**



**హైదరాబాద్, ఆగస్టు 29 :** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని చెరువులు పూర్తి నిర్లక్ష్యానికి గురయ్యాయని, చాలా చెరువులు ఆక్రమణల పాలయ్యాయని తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఆక్షేపించింది. చెరువుల శిఖం భూముల్లోనే లే-అవుట్లు వేసిన దౌర్భాగ్యకర పరిస్థితి ఏర్పడిందని పేర్కొంది. చెరువుల పరిరక్షణకు ప్రత్యేకంగా చిన్న నీటి పారుదల చట్టాన్ని రూపొందించాలని సర్కారుకు సిఫార్సు చేసింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి, సభ్యులు రాములునాయక్, గోపాల్ రెడ్డి, గంగాధర్, భవానీరెడ్డి బృందం నివేదికను అందజేసింది. చెరువుల పూర్తి స్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) హద్దులను గుర్తించి, ఆక్రమణలను తొలగించి, పరిరక్షిం చాలని నివేదికలో పేర్కొంది.రాష్ట్రవ్యాప్తంగా 44,170 చెరువులున్నాయని, అత్యధికంగా సిద్దిపేట జిల్లాలో 3,391, అత్యల్పంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 514 చెరువులు ఉన్నాయని రైతు కమిషన్ తెలిపింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత చిన్న నీటి పారుదల వ్యవస్థను భారీ నీటి పారుదల వ్యవస్థలో విలీనం చేయడం వల్ల చెరువుల నిర్వహణలో లోపాలు చోటుచేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. బీఆర్ఎస్ హయాంలో చెరువుల పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం వల్ల పరీవాహక ప్రాంతాలు దెబ్బతిని (మిగతా6లో..)

## సీజనల్ వ్యాధులను తేలికగా తీసుకోవద్దు

- ఫీవర్ సర్వేలను సమర్థవంతంగా నిర్వహించాలి
- ప్రభుత్వ హాస్పిటళ్లలో మందులు, టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉంచాలి
- ఐఎల్ఐ, స్వైన్‌ఫ్లూ కేసులపై అప్రమత్తంగా ఉండాలి
- మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్, ఆగస్టు 29:** సీజనల్ వ్యాధులపై మంత్రి దామోదర్ రాజనర్సింహా ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో సీజన్ వ్యాధుల పరిస్థితిపై ఆరోగ్య శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డెంగ్యూ, మలేరియా, చికన్‌గున్యా కేసులు తగ్గుముఖం పట్టాయన్నారు. గతేడాదితో పోలిస్తే డయేరియా, డిసెంట్రీ కేసులు కూడా తక్కువగా నమోదు అయినట్లు తెలిపారు. టైఫా యిడ్ కేసులు స్వల్పంగా పెరిగాయన్నారు. కేసులు పెరుగుతున్న జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి సారించా లని మంత్రి ఆదేశించారు. ఫీవర్ సర్వేలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి జ్వరం కేసును పర్యవేక్షించి.. అవసరమైన (మిగతా 7 లో..)

## ఎమ్మెల్యే అంటే.. భయమే లేదు

ఖైరతాబాద్ డబుల్ బెడ్ రూంల లక్కీ డ్రాలో ప్రోటోకాల్ రగడ నెలకొంది. ప్రోటోకాల్ పాటించకపోవడంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆగ్రహం

**అధికారులపై ఎమ్మెల్యే దానం నాగేందర్ ఫైర్**



**ఖైరతాబాద్ :** ఎమ్మెల్యే వచ్చే వరకు ఆగలేరా..? మీ ఇష్టం వచ్చినట్టు మీరు చేసుకుంటే ఎమ్మెల్యే ఉండి ఎందుకు..? మీ దృష్టిలో ఎమ్మెల్యేకు గౌరవం ఉందా.. లేదా..? మీరే పిలుచుకోండి ప్లాట్లు ఇచ్చుకోండి.. అని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అధికారులపై ఫైర్ అయ్యారు. ఖైరతాబాద్ డబుల్ బెడ్ రూంల లక్కీ డ్రాలో ప్రొటోకాల్ వివాదం నెలకొంది. అధికారులు ఎమ్మెల్యే దానం రాకముందే లక్కీ డ్రా కార్యక్రమం ప్రారంభించారు. తాను వచ్చే లోపే గృహ లక్ష్మి లక్కీ డ్రా ప్రారంభిం చడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేజ్‌పై నుంచి వెళ్లిపోతున్న దానం నాగేందర్‌ను ఓ అధికారి సార్ ఒక నిమిషం అని అడుగగా.. ఏం మాట్లాడుతున్నవ్.. మీకు సిగ్గుండాలి అసలు.. అధికారులకు మర్యాద లేదు.. అసలు భయం లేకుండా అవుతుంది. ఎమ్మెల్యే అంటే, ప్రొటోకాల్ అంటే భయం లేకుండా అయింది. ఇక్కడ ప్లాట్ల కోసం అప్లై చేసిన వాళ్లు ఎవరైతే ఉన్నరో ఎవరికీ రాకపోయినా నా దగ్గరికి రండి.. అందరికీ ప్లాట్లు రాక పోతే అధికారుల గల్లా పట్టి ఒక్కొక్కరికి ఇల్లు ఇప్పిస్తానంటూ కార్యక్రమం మధ్యలోనే వెళ్లిపోయారు.

## యానాం రేవులో భారీ ధర పలికిన పులసలు

### 1.3 కిలోలకు రూ.31,500 ధర



7లో..

ఉభయ గోదావరి జిల్లాల్లో పులస చేపల సీజన్ మొదలైంది. తాజాగా మత్స్యకారుల వలకు చిక్కిన రెండు పులస చేపలు వేలంలో రికార్డు ధర పలికాయి. యానాం రేవులో జరిగిన వేలం పాటలో ఈ రెండు చేపల ను కలిపి ఓ మహిళ ఏకంగా రూ.31,500కు కొను గోలు చేశారు.

## వైఎస్ జగన్‌కు వెన్నుపోటుదారుడు సజ్జల రామకృష్ణా రెడ్డే



7లో..

## నేడే నీట్ పీజీ పరీక్ష..

### హైదరాబాద్‌లో ఎంబీబీఎస్ విద్యార్థిని ఆత్మహత్య

**హైదరాబాద్, ఆగస్టు 29:** నగరంలోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో విషాదం నెలకొంది. నీట్ పీజీ అభ్యర్థిని ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని అపరాజిత హాస్టల్‌లో ఉంటూ నీట్ పీజీకి ప్రిపేర్ అవుతున్న యువతి విషం తాగి బలవన్మరణానికి పాల్పడింది. ఆదివారం నీట్ పీజీ పరీక్ష అనగా.. మనస్తాపంతో కర్నూలుకు చెందిన ఎంబీబీఎస్ విద్యార్థిని యశ్విత ప్రాణాలు తీసుకుంది. గత ఆరు నెలలుగా యువతి హైదరాబాద్‌లో ఉంటూ 'నీట్ పీజీ' పరీక్షకు ప్రిపేర్ అవుతోంది. మృతురాలు కర్నూలుకు చెందిన ప్రముఖ వ్యాపారి రామ్మోహన్ రెడ్డి ఏకైక కుమార్తె.సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి



తరలించారు. విద్యార్థిని మృతిపై కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఒక్కగానొక్క కూతురు మృతితో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరీక్షల మానసిక ఒత్తిడే యువతి ఆత్మహత్యకు కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు.

# నీట్-పీజీ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు

**అభ్యర్థులకు ఉదయం 7:30 నుంచి 8:45 వరకు మాత్రమే అనుమతి**

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 29:**

నీట్-పీజీ 2026 పరీక్షను ఎలాంటి లోపాలకు తవులేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలె క్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం డీసీపీ రామ్‌రెడ్డితో కలిసి జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పెద్దకల్వలలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లిలోని బందారికుంట సమీపంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నీట్-పీజీ 2026 పరీక్ష ఆగస్టు 30న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులను ఉదయం 7:30 గంటల నుంచి 8:45 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని చెప్పారు.అభ్యర్థులు తప్పనిసరిగా ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డుతో పాటు ఒరిజినల్ పర్మినెంట్/ప్రొవిజనల్ ఎంబీబీఎస్ క్వాలిఫికేషన్ సర్టిఫికెట్, దాని స్వీయ ధ్రువీకరించిన జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. అడ్మిట్ కార్డును నిర్దేశిత విధంగా ఒకే ఏ4 పేపర్‌పై కలర్‌లో బ్యాక్-టు-బ్యాక్ ప్రింట్ చేసుకోవాలని తెలిపారు.

**విద్యుత్, వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలి**

పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని టీజీఎన్‌పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. కేంద్రాల్లో హెల్త్ అసిస్టెంట్లను ఏర్పాటు చేసి అవసరమైన వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌ఓకు సూచించారు.పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

**సీసీటీవీ, మొబైల్ జామర్లతో నిఘా:**

పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ నిఘా, మొబైల్ జామర్లను ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి అభ్యర్థికి హెచ్‌హెచ్‌ఎండీ, మాన్యువల్ బాడీ ఫ్రిస్కింగ్ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఆధార్ ధ్రువీకరణ, ఫొటో, లెఫ్ట్ థంబ్ ఇంప్రెషన్, ఫేస్ కంపారిజన్, బార్‌కోడ్ స్కానింగ్ వంటి నిర్దేశిత ప్రక్రియలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, గడియారాలు, ఆభరణాలు, షూస్ వంటి వాటిని పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని స్పష్టం చేశారు.

**రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ల ఏర్పాటు:**

పరీక్షా పర్యవేక్షణ కోసం జిల్లాలో రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రశ్నపత్రం ఐదు టైమ్-బౌండ్ సెక్షన్లుగా ఉంటుందని, ఒక్కో సెక్షన్‌కు 42 నిమిషాల సమయం ఉంటుందని పేర్కొన్నారు.అభ్యర్థులకు వాటర్ బాటిల్ అందిస్తామని, రఫ్ షీట్, పెన్ అందించబడవని తెలిపారు. పరీక్ష ప్రారంభానికి ముందు రిజిస్ట్రేషన్ పూర్తయిన అనంతరం అభ్యర్థులకు బయో బ్రేక్‌లకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు.సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల్లో అమలు చేయాల్సిన అన్ని నిబంధనలను అధికారులు, పరీక్షా సిబ్బంది కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, తహసిల్దార్ రాజయ్య, సుల్తానాబాద్ తహసిల్దార్ బషీరుద్దీన్, రామగిరి తహసిల్దార్ సుమన్, పరీక్షా కేంద్రాల నిర్వాహకులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కళ్ళకల్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం

**సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్**

**వాస్తవం : మనోహరాబాద్:**

నూతన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్ తెలిపారు. మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలో సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రజలకు కార్డుల ప్రక్రియపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల జారీ విధా నం, అర్హతలు,అవసరమైన వివరాలపై ప్రజలకు వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. స్మార్ట్ రేషన్ కార్డుల కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిషోర్,వార్డు సభ్యులు శ్రీనివాస్ గౌడ్,మనీషా మల్లేష్,అనసూయ కృష్ణ,ఖాజా మొయినుద్దీన్, ఇర్ఫాన్,గుజ్జా స్వామి,రాజశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి,మెదక్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎరుకలి నరసింహ,మాజీ వార్డు సభ్యులు రమేష్,వెంకటేష్,దండు సత్యనారాయణ,గ్రామ అధ్యక్షుడు రంగాచారి,గ్రామ పెద్దలు పాల్గొన్నారు..



# అర్హుల చేతుల్లోకి స్మార్ట్ రేషన్ కార్డులు



**వాస్తవం : మనోహరాబాద్:**

అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మనోహరాబాద్ మండలంలోని పరికిబండ గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ ఠాకూర్ మోతిబాయి లక్ష్మణ్‌సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నిమ్మల మహేష్,పాలకవర్గ సభ్యులు,పంచాయితీ కార్యదర్శి కుమార్,గ్రామ పెద్దలు,రేషన్ డీలర్ మధు సూదన్‌గౌడ్,యువత,గ్రామస్తులు పాల్గొన్నారు..

# కిష్టాపూర్‌లో అన్నదానం



**వాస్తవం : బీర్కూర్**

కిష్టాపూర్ గ్రామంలో శనివారం అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానానికి గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదాన్ని సిద్ధం చేసి భక్తులకు వడ్డించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అన్నదానం మహాదానమని, ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం ద్వారా మానవతా విలువలను చాటుకోవచ్చని తెలిపారు. గ్రామంలో ఐక్యత, సోదర భావం పెంపొందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.అన్నదాన కార్యక్రమంలో సర్పంచ్ మానేవ్వా గంగొండ ఉపసర్పంచ్ కృష్ణ వార్డు మెంబర్లు బీరప్ప, కృష్ణమూర్తి గోపాల్, విట్టల్ గ్రామ పెద్దలు శ్రీను పటేల్, అంజయ్య,నారంవెంకన్న,గ్రామ యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కూలిన ఇంటి పైభాగం

**- తప్పిన ప్రాణాపాయం**

**వాస్తవం : చిగురుమామిడి:**

శిథిలావస్థలో ఉన్న పాత ఇల్లు పైకప్పు భాగం కూలిపెను ప్రమాదం తప్పిన ఘటన శనివారం ఉదయం నవాబుపేటలో చోటుచేసుకుంది. బాధితుడి వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బోయిని రామయ్య ఉదయం దాదాపు 5 గంటల సమయంలో నిద్ర లేచి బయటకు వెళ్లే సమయంలో తన ఇంటి పైకప్పు భాగం ప్రమాదవశత్తు కూలిపోయిందని ఆ శబ్దానికి ఒక్కసారిగా నిద్రలో నుంచి మేల్కొని కుటుంబ సభ్యులు లేచి చూసేసరికి తమ పక్కనే ఇంటి పైకప్పు భాగం కూలి పడడంతో భయభ్రాంతులకు గురై ఉలిక్కిపడ్డామని ఆ సమయంలో ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఇంటి లోపల నుండి పరుగు పరుగున బయటికి పరిగెత్తామన్నారు.ఎన్నో ఏళ్ల నుండి మట్టి గోడలు కుమ్మ రి పెంక,పాలిథిన్ కవర్లతో కప్పబడి తమ ఇల్లు శిథిలా వస్థలో ఉందని ప్రతి వర్షాకాలం సీజన్లో గోడలు తడుస్తూ ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితిలో తామున్నామన్నారు.గతంలో అధికారులకు సమాచారం అందించినా ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు దరఖాస్తు చేసుకున్నా కానీ తమకు ఇల్లు మంజూరు చేయలేదని బాధితుడు రామయ్య ఆవేదన వ్యక్తం చేశాడు.రెవెన్యూ అధికారులకు,గ్రామ సర్పంచ్‌కు సమాచారం అందించగా జిపిఓ శ్రీనివాస్ ఘటనా స్థలానికి చేరుకొని కూలిపోయిన ఇల్లును పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు ప్రస్తుతం ఇల్లు పై కప్పు కూలడంతో నిరాశ్రయులుగా ఉన్న తమకు ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.


**బాధితుడిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి**



ఇల్లు పైకప్పు భాగం కూలిపోయి నిరాశ్రయులైన గ్రా మానికి చెందిన బాధితుడు బోయిని రామయ్య కుటుం బానికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి వారి కుటుంబాన్ని ఆదుకొని ఇందిరమ్మ ఇల్లు మంజూరు పథకం రెండవ విడతలో భాగంగా వారి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఉన్నతాధికారులు, హుస్నాబాద్ ఎంఎల్ఏ మంత్రి పొన్నం ప్రభాకర్ పారదర్శకంగా పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయ వలసిందిగా కోరుతున్నాం.

**బోయిని విజయ్ కుమార్**
**అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు**
**నవాబుపేట**





# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

**- జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రం**

**వాస్తవం : జగదేవపూర్**



గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రం అన్నారు. శనివారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు కోసం భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 17 గ్రంథాలయాలు ఉన్నట్లు తెలిపారు. గ్రంథాలయాల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 17 గ్రంథాలయాలు ఉన్నప్పటికీ సిబ్బంది ఏడుగురు మాత్రమే ఉన్నారని 22 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఖాళీల భర్తీ కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయినట్లు వివరించారు. జిల్లాలోని గ్రంథాలయాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. తిగుల్ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు కోసం భవనం సిద్దంగా ఉందని త్వరలోనే ప్రారంభానికి చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమయాన్ని వృధా చేయకుండా ఉదయం సాయంత్రం గ్రంథాలయా లకు వెళ్లి పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు చదవాలని అలాగే చరిత్ర గల పుస్తకాలను చదవాలన్నారు. గ్రంథాలయాలతోటి ప్రతి ఒక్కరికి విజ్ఞానం కలుగు తుందన్నారు. అనంతరం చైర్మన్ కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ భూమయ్య, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, వివిధ పార్టీల నాయకులు దయానంద రెడ్డి, గ్రామ నాయకులు కరుణాకర్ రెడ్డి, పరశురామ్, జంగని ఐలయ్య, మనోజ్, చింటూ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా జెఎసి కార్యవర్గ సమావేశం

**వాస్తవం : లక్ష్మణ చందా**



రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో శనివారం జిల్లా కమిటీ సమా వేశం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా కమిటీ నిర్వహణ, మండల కమిటీలు వేయడంపై చర్చించడం జరిగింది. అలాగే ఆగస్టు 31 సోమవారం విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడం వలన వివిధ మండలాల్లోని ఎంపీడీవో లకు జిల్లా కేంద్రంలో ని జిల్లా కలెక్టర్లకు మెమోరాం డం ఇవ్వడం పై తీర్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రామగిరి రవీందర్, జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న, లీగల్ అడ్వైజర్ బోడిగం శ్రీకాంత్, జిల్లా అధికార ప్రతినిధి ముద్ర బోయిన వినేష్, జిల్లా కార్యదర్శి కల్లూరు సుధాకర్, సోషల్ మీడియా ఇన్చార్జి బొజ్జ అశోక్ ముదిరాజ్, ఎం జె ఎస్ నాయకులు చిట్టి సాయన్న పాల్గొన్నారు.



# సెప్టెంబర్1ని పెన్షన్ విద్రోహక దినంగా పాటించాలి

**టి ఆర్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్**



**వాస్తవం : కోనరావుపేట**

సెప్టెంబర్ 1 ని పెన్షన్ విద్రోహక దినంగా పాటించి విజయవంతం చేయాలని టి ఆర్ టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ పిలుపునిచ్చారు.కోనరావుపేట మండలం ధర్మారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. అనంతరం సిపిఎస్ వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ.... సెప్టెంబర్ 1ని సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలు 'పెన్షన్ విద్రోహ దినం'గా పాటిస్తూ జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయాలని కోరారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే ప్రధాన డిమాండ్‌తో తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కదలి వచ్చి పెద్ద ఎత్తున సెప్టెంబర్ 1 న నిరసన కార్యక్రమాలు, మహాధర్నాలు నిర్వహించాలని కోరారు.రిటైర్మెంట్ సమయంలో పెన్షన్ మొత్తాన్ని ముందస్తుగా అమ్ముకునే సదుపాయం ఇందులో ఉండదన్నారు. వెల్ఫేర్ ఫండ్స్ లేకపోవడం వల్ల రిటైర్మెంట్ తర్వాత పాత పెన్షన్ ఉద్యోగులకు లభించే వైద్య, ఇతర రాయితీలు సిపిఎస్ పరిధిలోకి రావన్నారు. ఒక ఉద్యోగ ఉపాధ్యాయుడు 30 నుండి 35 సంవత్సరాలు ప్రభుత్వ యంత్రాంగంలో పనిచేసిన వ్యక్తి రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ లేకపోవడం చాలా బాధాకరం అన్నారు.కావున ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల జరుగుతున్న ఆర్థిక నష్టాన్ని గ్రహించి వెంటనే ఓ పి ఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో టిఆర్ టిఎఫ్ కోనరావుపేట మండల అధ్యక్షులు గాజంగి విష్ణు, ప్రధాన కార్యదర్శి సుల్తాన్ రాజు, వేములవాడ మండల అధ్యక్షులు కోళ్ల వినయ్ కుమార్, కనకయ్య, రెడ్డి రవి, కర్రోళ్ల రాజలింగం, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, ఆనంద్ రాజు, చక్రపాణి, దేవదాస్ , ప్రవీణ్, గంగ నర్సయ్య, ఐలయ్య, రవీందర్, స్వప్న, ఉమాదేవి, జ్యోతి, పద్మ, మిరియం, మంజుల, సువర్ణ, కవిత, తుకారం, శ్రీకాంత్,ప్రశాంత్,విద్యా రాణి, లక్ష్మణ్,రాజేష్, నర్సయ్య , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో ఉన్నాం.. భరోసా ఇద్దాం

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య**



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:**

ప్రభుత్వం మారినా ప్రజలకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలే గ్రామాల్లో భరోసాగా నిలుస్తున్నారని, అదే స్ఫూర్తిని కొనసాగించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పిలుపునిచ్చారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన నిరసన కార్యక్రమాల పిలుపులో భాగంగా నిర్వహించిన ఈ సమావేశంలో తోట ఆగయ్య మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. సెప్టెంబర్ 2 నుంచి 7వ తేదీ వరకు చేపట్టే కార్యక్రమాలపై కార్యకర్త లకు అవగాహన కల్పించారు.నాఫ్‌స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తున్న తీరుపై ప్రజలు ఇప్పటికే ఒక అంచనాకు వచ్చారని, ఆ విషయం కాంగ్రెస్ నాయకులకు కూడా తెలుసన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఏమీ లేదని, లంకెబిందెల కోసం వచ్చామని బహిరంగ వేదికలపై చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు అందినకాడికి దండుకునే పనిలో ఉన్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి తుల ఉమ మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎలా అమలు చేయకుండా మోసం చేసిందో ప్రజలకు వివరిస్తే చాలని తెలిపారు. వివిధ వర్గాలకు ఇచ్చిన హామీలు, వాటి అమలులో జరిగిన జాప్యాన్ని ప్రజలకు వివరించి, ప్రతి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# నేత్రదానంతో ఇద్దరికి చూపు

**నేత్రదాన పక్షంలో ఓల్డ్ ఏజ్ హోంల్లో అవగాహన**



**వాస్తవ: సిరిసిల్ల**

'సర్వేంద్రియాణాం నయనం ప్రధానం' అన్నారు. కంటి చూపు ఒకసారి పోతే తిరిగి రానట్టె, అందువల్ల కంటికి ప్రమాదం జరుగకుండా, జబ్బులు రాకుండా జాగ్రత్తపడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి అంజేలా ఆల్ఫ్రెడ్ పేర్కొన్నారు. సిరిసిల్ల రంగినేని ట్రస్ట్ ఓల్డ్ ఏజ్ హోం రగుడు, లగిశెట్టి శ్రీనివాస్ ఓల్డ్ ఏజ్ హోమ్ తంగళ్ళపల్లి, ప్రభుత్వ ఓల్డ్ ఏజ్ హోమ్ మండే పల్లి లో 41వ నేత్ర దాన పక్షంలో భాగంగా శనివారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఎంజేలా అల్ఫ్రెడ్ మాట్లాడుతూ.. భారతదేశంలో 12 లక్షల మంది కార్నియా ఆంధత్వముతో బాధపడుచున్నారని ఇందులో ఎక్కువ మంది చిన్నపిల్లలున్నారని తెలిపారు .కారియా వల్ల కనుపాపకు కలుగు అంధత్వము వాటి నివారణ గురించి 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను జిల్లాలో తేది 25-8-2026 నుండి 8-9-2026 వరకు జరుపుతున్నాని తెలిపారు. నేత్రదానం చేయండి - మరో ఇద్దరికి చూపుని ప్రసాదించండి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ నయీమ్ జహా, రాజేందర్, నిఖిల్, నాగరాజు ఆప్తో మెట్రిస్ట్ లు, ఓల్డ్ ఏజ్ హోమ్ కోఆర్డినేటర్ మమత, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడల దినోత్సవం

**ప్రతిభ క్రీడాకారులకు మెడల్, మెమెంటో, ప్రశంసా పత్రాలు**



**వాస్తవం : సిరిసిల్ల**

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనుమతితో మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన పురస్కరించుకొని సిరిసిల్లలోని మినీ స్టేడియంలో శనివారం నేషనల్ స్పోర్ట్స్ డే 2026 సందర్భంగా వాలీబాల్ కబడ్డీ, ఆర్చరీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు విజేతలకు జాతీయ స్థాయిలో వివిద క్రీడాంశాలలో గెలుపొందిన విజేతలు 20 మందికి జిల్లా విద్యాధికారి శ్రీరామ్ మొండయ్య, జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ అఫ్జల్ బేగం, నెహ్రూ యువ కేంద్ర కో-ఆర్డినేటర్ కిరణ్ కుమార్ ల చేతుల మీదుగా ప్రథమ ద్వితీయ బహుమతులు గోల్డ్ సిల్వర్ మెడల్స్, మెమెంటోలు, ప్రశంస పత్రాలు అందజేశారు. జిల్లా యువజన మరియు క్రీడలశాఖ అధికారి ఏ రాందాస్ అధ్యక్షతన క్రీడోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ నోడల్ ఆఫీసర్ డి ప్రభాకర్, వాలీబాల్ అకాడమీ కోచ్ లు, కబడ్డీ కోచ్ లు, క్రీడాకారులు, క్రీడాకారుల తల్లిదండ్రులు, యూత్ అసోసియేషన్ సభ్యులు, పాఠశాల, కళాశాల బాల బాలికలు పాల్గొన్నారు.

# పదవ వార్డులో ఓటర్స్ సవరణ చేసుకోవాలి



**వాస్తవం : అందోల్**

సర్ ప్రక్రియలో తప్పిదాలు ఉన్నవారు ఓటర్ సవరణ చేసుకోవాలని అందోల్ జోగిపేట మున్సిపల్ పదవ వార్డ్ కౌన్సిలర్ రేఖ ప్రవీణ్ తెలిపారు. పదవ వార్డులో సర్ ప్రక్రియ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో తప్పుగా పడి నోటీసు అందుకున్న వారు వెరిఫికేషన్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్, మున్నూరు రాజు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కొత్త హనుమాన్ జాతర

**పాల్గొని స్వామిని దర్శించిన ఆది శ్రీనివాస్**

**వాస్తవం : చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలో శ్రావణ మాసం సందర్భంగా శ్రీ కొత్త హనుమాన్ స్వామి ఆలయంలో శనివారం జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తుల ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, భోజన సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామిని దర్శిం చుకొని మొక్కులు సమర్పించారు.ప్రజలంతా స్వామివారి కృపతో ఆయురారోగ్యా లతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పులి సత్యం గౌడ్, వార్డు సభ్యులు, రాజకీయ పక్ష నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గొట్టె ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు దారం రామచంద్రం, తదితరులు, భక్తుల పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి విరాళం



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి, ఆలయ విస్తరణ పనుల కోసం భక్తులు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు.కొత్తపల్లి (హవేలీ) గ్రామానికి చెందిన దూస రిషికేష్ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు రూ.25,000 నగదును శనివారం విరాళంగా అందజేశారు. ఆలయ ప్రోటోకాల్ కార్యాలయంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మకు ఈ మొత్తాన్ని స్వయంగా అందజేసి రసీదు పొందారు.స్వామివారి ఆలయ అభివృద్ధి కి భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేయడం పట్ల ఆలయ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర మంత్రి, ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌తో కలిసి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్ లకు అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు వారికి వేదాశీర్వచనం చేయగా, ఆలయ డిప్యూటీ ఈవో ప్రతాప నవీన్ కుమార్ స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదాలను అందజేశారు.తెలంగాణ సుభిక్షంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీ శ్రీనివాస్ శర్మ, పిఆర్ఓ పెరిక శ్రీనివాస్, ఆలయ ఉద్యోగులు, అర్చక బృందం, వేద పండితులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అంటారనితనం పూర్తిగా నిర్మూలన

**ఎంపీడీఓ రామ్మోహన్ ఆచారి**



**వాస్తవం : చిగురుమామిడి :**

పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం మండలంలోని రామంచలో గ్రామ సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీడీఓ రామ్మోహన్ ఆచారి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనం అనేది పూర్తిగా నిర్మూలించడం,నిషేదించడం జరిగిందన్నారు. సమాజంలో పౌరులు అందరు సమానమేనని,స్వేచ్ఛ, సౌభ్రాతృత్వంతో అందరు కలసి మెలసి జీవించాలని,పౌరులు అందరు చట్టాల పట్ల అవగాహన పెంచుకొని తధనుగుణంగా నడుచుకోవాలన్నారు. గ్రామంలో హోటళ్ళలో రెండు గ్లాసుల విదానంగాని, ఆలయ ప్రవేశ విషయములో గాని వివక్ష చూపవద్దని అలా ఎవరైనా ఇతర ప్రజల పట్ల వివక్ష చూపినట్లయితే చట్ట రీత్యా నేరం అన్నారు.వారికి చట్టప్రకారం కఠిన శిక్షలు అమలు అవుతాయన్నారు.అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఒంటెల కిషన్ రెడ్డి గ్రామంలో అందరం సోదర భావముతో కలసి మెలసి జీవిస్తున్నామని తమ మధ్య బేధాభిప్రాయాలు లేవన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రజనీ కాంత్ రెడ్డి,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి,ఎఇఓ ప్రణయ్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎస్సీ హాస్టల్ వార్డెన్,ఆశా వర్కర్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

**సలాబత్పూర్ అంజన్న స్వామి ఆలయానికి**

# భక్తుల పాదయాత్ర



**వాస్తవం : మద్నూర్ :** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో సలాబ త్పూర్ ఆలయం వద్దకు శ్రావణమాసం మూడవ శనివారం సందర్భంగా భక్తులు మూడు రాష్ట్రాల సరి హద్దులో గల మద్నూర్ మండలంలోని సలాబత్పూర్ ఆంజనేయ స్వామి ఆలయానికి భక్తులు శనివారం భారీ సంఖ్యలో పాదయాత్రతో చేరుకున్నారు. జుక్కల్ మండలంలోని మాదాపూర్ హంగర్గా గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు భజన కీర్తనలతో దాదాపుగా 25 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టడంతో ఆంజనేయస్వామి ఆలయం భక్తుల సందడితో కిక్కిరిసిపోయింది. అన్నదానాలతో ఆలయ ఆవరణం భక్తులతో సందడిగా కనిపించింది. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ అధికారులు భక్తుల సహాయార్థం ముమ్మర ఏర్పాట్లు చేశారు.

# అండగా ఉంటా..
# బాధిత కుటుంబాలకు భరోసా

### అభయమిచ్చిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

**వాస్తవం : హుస్నాబాద్ :**

బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఏ అవసరం వచ్చినా తనను స్వయంగా సంప్రదించాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ భరోసా కల్పించారు. శనివారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురు మామిడి, సైదాపూర్ మండలాల్లోని బాధితుల కుటుంబాలను కలిసి వారిని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చిగురు మామిడి మండలం రేకొండ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు తాటికొండ సందీప్ రెడ్డి అమ్మమ్మ మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామంచ గ్రామంలో నర్రా జగదీశ్వర్ రెడ్డి కుటుంబాన్ని, ఇందుర్తి గ్రామంలో గౌరవేని లచ్చవ్వ, పల్ల రాములు సీతారాంపూర్ గ్రామంలో ముసుకుల వెంకటరెడ్డి చిగురుమామిడిలో కోనేటి వెంకవ్వ మృతి చెందగా ఆయా కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అలాగే సైదాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని, మృతి చెందిన వారి కుటుంబాలను సతీష్ కుమార్ పరామర్శించారు. సైదాపూర్ మండలం గుజ్జులపల్లి గ్రామంలో బొంకూరు కొమురయ్య సతీమణి రాజమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరా మర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాం క్షించారు. నల్ల రామయ్య పల్లి గ్రామంలో పోలసాని లక్ష్మణరావు రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి పరామర్శించి,ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఓల్సాని నరసింహారావుకు కాలు ఆపరేషన్ జరిగిన



నేపథ్యంలో నివాసానికి వెళ్లారు. ఆరో గ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలు కొని సాధారణ జీవితం కొనసాగించాలని ఆకాం క్షించారు. బొమ్మకల్ కు చెందిన వేముల నారాయణ అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం పళ్ళ భాగ్య, ఏలూరి రాధా, చిట్టి కిరణ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సతీష్ కుమార్ మాట్లాడుతూ... కుటుంబంలో ఒకరిని కోల్పోవడం ఎంతో బాధాకరమని, ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబాలకు భగవంతుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. ఎలాంటి అవసరం ఉన్నా తనను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. పరా మర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ తో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను
# పకడ్బందీగా పూర్తి చేయాలి

### ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలి
### అభ్యంతరాలు, దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి
### శాంతినగర్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**


ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.పెద్దపల్లి పట్టణంలోని 2వ వార్డు శాంతినగర్‌లో శనివారం జరుగుతున్న ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో చేపడుతున్న ఓటర్ల వివరాల పరిశీలన, మ్యాపింగ్, దరఖాస్తుల స్వీకరణ తదితర ప్రక్రియలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, అందుబాటులో ఉన్న రికార్డులతో సరిపోల్చిన అనంతరం నమోదు చేయాలని తెలిపారు.ఓటరు పేరు, చిరునామా, వయస్సు, కుటుంబ వివరాలు తదితర అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. ఒకే వ్యక్తికి బ



హుళ ప్రాంతాల్లో ఓటు ఉన్నట్లు గుర్తించిన సందర్భాల్లో నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నిర్ధారించాలని ఆదేశించారు.బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించే సమయంలో ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అర్హత కలిగిన ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకునేలా సహకరించాలని తెలిపారు.ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు, అభ్యంతరాలను స్వీకరించి, వాటిని నిర్ణీత గడువులోగా నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి వివరాన్ని పలుమార్లు పరిశీలించిన తర్వాతే నమోదు, ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, సంబంధిత ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య, తహసీల్దార్ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, బీఎల్ఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ‘సర్’ నోటీసుల పరిష్కార ప్రక్రియపై
# అఖిలపక్ష నేతలతో సమీక్ష

### గడువులో సమర్పించాలని విజ్ఞప్తి
### వేములవాడ ఆర్ డి ఓ కెఎస్ బి కుమారి



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో శనివారం అఖిలపక్షం నాయకులతో “సర్” నోటీసుల పరిష్కార ప్రక్రియపై ఆర్ డి ఓ కెఎస్ బి కుమారి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.సర్ ప్రక్రియ సంపూర్ణంగా, పారదర్శకంగా, పటిష్టవంతంగా నిర్వహించేందుకు ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. నిర్ణహించిన తేదీల్లో సరైన ధ్రువీకరణ పత్రాలతో ఓటర్లు హాజరయ్యేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు, విద్యావంతులు, మేధావులు అవగాహన కల్పించాలని ఆర్ డి ఓ విజ్ఞప్తి చేశారు.ఓటరు మార్పులు, చేర్పులకు, స్థల మార్పిడికి ఫారం 8 ని, కొత్తగా ఓటరు నమోదుకు ఫారం 6ను అన్ని వివరాలతో బీఎల్ఓలకు నిర్ణీత సమయంలో ధరఖాస్తు అందించాలని కోరారు.ఈ సమావేశంలో అఖిలపక్ష నేతలు వొలిచాల నిత్యానందరావు, పొలాస నరేందర్, చింతలకోటి రామస్వామి గౌడ్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# పంటలను ఆశించే
# పురుగులు,తెగుళ్లను ముందే గుర్తించాలి

### ఆత్మ-ఆర్పిఎల్ పిడి చత్రు నాయక్
### పంటల సమగ్ర సస్యరక్షణపై రైతులకు శిక్షణ



**వాస్తవం : చిగురుమామిడి:**

చిగురుమామిడి రైతు వేదికలో శనివారం రైతులకు ఆత్మ-ఆర్పిఎల్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.వరి సాగులో ఆధునిక పద్ధతులు,తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని వ్యవసాయ శాఖ మండల అధికారి తాటిపల్లి పున్నమి చందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరైన ఆత్మ ఆర్పిఎల్ పిడి చత్రు నాయక్ మాట్లాడుతూ వరి పంటలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అందించే 7 రకాల సన్న రకాల వంగడాల గురించి రైతులకు వివరించారు.వరి సాగులో శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, కాలానుగుణంగా వచ్చే పురుగులు,తెగుళ్ల యాజమాన్యం,సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెఆర్ అగ్రికల్చర్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్,వ్యవసాయ శాస్త్రవేత్త హరికృష్ణ మాట్లాడుతూ వరి పంటలో అధిక దిగుబడులు సాధించడానికి పాటించాల్సిన సాగు పద్ధతులు,వరి సన్న రకాల ఎంపిక,శాస్త్రీయ ఎరువుల యాజమాన్యంపై రైతులకు దిశానిర్దేశం చేశారు. పంటలను ఆశించే పురుగులు,తెగుళ్లను ముందుగానే గుర్తించి,సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలాని సూచించారు.అనంతరం రైతులు అడిగిన పలు సందేహాలను అధికారులు,శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు.శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా వరి పంటలో అధిక దిగుబడులు, నాణ్యమైన ఉత్పత్తి,మెరుగైన ఆదాయాన్ని సాధించవచ్చని అధికారులు రైతులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చిగురు మామిడి గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని,ఏటీఎం అర్చన,వ్యవసాయ విస్తరణ అధికారులు,మండలంలోని ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను

సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి సంపాదకత్వంలో వెలువడుతున్న అశేష పాఠకాదరణ ఉన్న

వాస్తవం జనోదయ

తెలుగు దినపత్రికలకు
విలేకర్లు కావలెను.



సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణారెడ్డి
సంపాదకత్వంలో

9618616110, 8074124190

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# పరిశ్రమలకు సత్వర అనుమతులు ఇవ్వండి

## వరంగల్ జిల్లాకు 16.3 కోట్ల పెట్టుబడులు 19 పరిశ్రమలకు గ్రీన్ సిగ్నల్

## జిల్లా కలెక్టర్ సత్య శారద




వాస్తవం : వరంగల్ ప్రతినిధి

వరంగల్ జిల్లాలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో టీజీ- ఐ పి ఏ ఎస్ ఎస్, ద్వారా వచ్చిన దరఖాస్తుల పురోగతిని కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఇటీవల దరఖాస్తు చేసుకున్న 19 పరిశ్రమల ద్వారా జిల్లాలో రూ. 16.03 కోట్ల పెట్టుబడులు రానున్నయని, దీని ద్వారా 152 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని, అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ పరిశ్రమలకు అవసరమైన అన్ని అనుమతులు, క్లియరెన్స్‌లను నిబంధనల మేరకు సత్వరమే మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం టీ ప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన లబ్దిదారుల 9 వాహనాలకు రూ. 31.52 లక్షల రాయితీని కమిటీ ఆమోదించింది. ప్రభుత్వ పారిశ్రామిక ప్రోత్సాహక పథకాల లబ్ది అర్హులందరికీ అందేలా శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జీఎం ఇండస్ట్రీస్ నరసింహమూర్తి, లీడ్ బ్యాంక్ మేనేజర్ జీవన్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వాహన దారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి:డి టి ఓ నరేశ్




వాస్తవం : మోత్కూర్

వాహన దారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని యాదాద్రి డి టి ఓ నరేశ్ సంగెం తెలిపారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో శ్రీ లక్ష్మీ మోటార్స్ నిర్వాహకులకు రాష్ట్ర స్థాయి బెస్ట్ స్కూటర్ సేల్స్ అవార్డు వచ్చిన సందర్భంగా హీరో డెస్టిని కస్టమర్ మీట్ ను శనివారం షోరూం లో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిటీఓ నరేష్ మాట్లాడారు. శ్రీ లక్ష్మీ మోటార్స్ నిర్వాహకులకు రాష్ట్ర స్థాయి అవార్డు రావడం పట్ల వారిని అభినందించారు. డి టి ఓ, మున్సిపల్ పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గడ్డం. స్వప్న సోమనర్స య్య, వైస్ చైర్మన్ పల్లెర్ల. వెంకన్న గుప్త, కౌన్సిలర్ లు కూర్మిళ్ల. ప్రమీల రాములు,సుల్తాన్ స్వామి, కొండా.శోభ సోమయ్యలు, మొగుళ్ల. అనురాధ శ్రీనివాస్ రెడ్డి, గనగాని .శైలజ నర్సయ్య, బీసు .శ్రీకాంత్ గౌడ్, నల్ల మధు, కారుపోతుల. వెంకన్న గౌడ్, మెంట రమణ నాగేష్, శ్రీ లక్ష్మీ మోటార్స్ నిర్వాహకులు మెట్టు. మంగేష్, మెట్టు. గణేష్, నాగలక్ష్మి, శ్రీ లత,వాహన దారులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 9న చలో వరంగల్‌ను విజయవంతం చేయాలి



ఎమ్మార్పీఎస్ మద్దూరు,దూళ్మిట్ట మండలాల కమిటీలు ఎన్నిక

వాస్తవం : మద్దూరు

సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా ఇంచార్జి మంద కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. మద్దూరు మండల కేంద్రంలోని తాజ్ గార్డెన్‌లో పాకాల ఇసాక్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మద్దూరు,దూళ్మిట్ట మండలాల కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు. మద్దూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా పాకాల ఇసాక్ మాదిగ, అధికార ప్రతినిధిగా ఇప్పల మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా చిలుక సతీష్, ఉపాధ్యక్షుడిగా చిలుక బాబు ఎన్నికయ్యారు. ఎంఎస్పీ అధ్యక్షుడిగా గాదెపాక కుమార్, అధికార ప్రతినిధిగా ఎర్ర రాములును నియమించారు. దూళ్మిట్ట మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా నల్ల రాజేష్,అధికార ప్రతినిధిగా గుండె రాజు, ప్రధాన కార్యదర్శిగా మొంగి బాలరాజును నియమించారు. ఈ సందర్భంగా మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందరికీ దక్కేలా ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు. వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం ఎమ్మార్పీఎస్ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా నాయకులు సుందరగిరి భాస్కర్ మాదిగ, మద్దూరు గ్రామ సర్పంచ్ దామెర మల్లేశం, గడిపే మౌనిక, అనిల్‌కుమార్, దాసారం బాలకృష్ణ, మాజీ సర్పంచ్ జీడికంటి సుదర్శన్, మల్లారపు రాజు, వేల్పుల రమేష్, నాయకులు నాగులపల్లి కుమార్‌తో పాటు మద్దూరు,దూళ్మిట్ట మండలాల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధ్యాన్ చంద్‌ను యువత స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి


## పురపాలక సంఘు ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడా పోటీలు



వాస్తవం : హుస్నాబాద్

నేటి యువత ధ్యాన్ చందు ను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘ ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్ చంద్ జయంత్ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ చైర్ పర్సన్ దండి లక్ష్మి హాజరై క్రీడా రంగానికి చేసిన అసమాన సేవలను స్మరించుకుంటూ, భారత ప్రభుత్వం ధ్యాన్ చంద్ పుట్టినరోజును జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రకటించారని అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఇచ్చే అత్యున్నత పురస్కారానికి 'మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు'గా పేరు మార్చి ఆయనను గౌరవించుకున్నామని గుర్తు చేశారు.నేటి యువత ధ్యాన్ చంద్ ను స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో రాణించాలని, భారతదేశానికి 1928, 1932, 1936 ఒలింపిక్స్‌లో వరుసగా మూడు బంగారు పతకాలను అందించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు.హాకీ ఆటలో ఆయన చూపిన ప్రతిభకు గానూ 'హాకీ మాంత్రికుడు' అని పిలుస్తారని తెలియజేశారు. అనంతరం క్రికెట్ గేమ్ లో గెలిచిన జట్టుకు ట్రోఫీ అందించారు.పాలకవర్గ సభ్యుల కు షీల్డ్ ను బహుకరించారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అనిల్ కు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ ,వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ , కౌన్సిలర్స్ అనూష , లత , రజిత , తిరుపతి , బొలిశెట్టి రాజు , సంపత్ , సరిత ,గడిపే సంపత్ , మంజుల , వరప్రసాద్ , రమేష్ , శ్రీనివాస్,రజిత , కిరణ్ ప్రసాద్, గాదెపాక రవీందర్ ,సుప్రజ, బత్తుల స్వరూప, శోభన్ బాబు , కో ఆప్షన్ సభ్యులు లావణ్య , హసన్ , సరోజన , గ్లోరినా, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమూల్యమైన సాహిత్య సంపదకు మూలం తెలుగు భాష



వాస్తవం : హుస్నాబాద్

అమూల్యమైన సాహిత్య సంపద తెలుగు భాషలోనే ఉందని, ఆంగ్ల భాష వ్యామోహంలో మాతృభాషను మరవకూడదని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి అన్నారు. శనివారం హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శతక పద్య పఠనాన్ని చేపట్టారు. స్వర్గీయ గిడుగు రామ్మూర్తి జన్మదినం సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీ అని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం విద్యార్థులకు ప్రాథమిక విద్యను మాతృభాషలోనే బోధించాలని తెలిపారు. భావవ్యక్తీకరణ, ఉద్వేగ వికాసాభివృద్ధికి మాతృభాష తోడ్పడుతుందని వివరించారు. సామాజిక మాధ్యమాల ప్రభావం వలన ఏ భాషను కూడా స్పష్టంగా నేర్చుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు భాషలో ఉన్న అమూల్యమైన సాహిత్య సంపదను తెలుసుకోవాలంటే మాతృభాష పరిజ్ఞానం తప్పనిసరి అని తెలిపారు. విద్యార్థులు వేమన, సుమతి, భాస్కర, కుమార శతకాలలోని పద్యాలను చదివి తాత్పర్యాలను వివరించారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డా. బి. నైనా దేవి మాట్లాడుతూ... వ్యవహారిక భాష ఉద్యమానికి గిడుగు రామ్మూర్తి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# ఫీజు బకాయి బిజెపి లాడాయి పేరిట నిరాహార దీక్ష

వాస్తవం : రాజేంద్రనగర్

విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఫీజు బకాయిల విడుదల కొరకే బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వంతో లడాయి చేస్తుందని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఆయన శనివారం ఒక రోజు నిరాహార దీక్షను చేపట్టారు. జిహెచ్ఎంసి శంషాబాద్ డివిజన్ చౌరస్తాలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో రైతులకు, ప్రజలకు ప్రతి అంశంలో సమస్యలను సృష్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముప్పు తిప్పలు పెడుతుందని విమర్శించారు. ఇప్పుడు విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా కాలయాపన చేయడం సిగ్గుచేటు అన్నారు. బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల వెంట బిజెపి పార్టీ ఎప్పుడూ ఉంటుందని వారి భవిష్యత్తు కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లేష్ యాదవ్, వై. శ్రీధర్, మల్లారెడ్డి, మమత, బొక్క బాల్రెడ్డి, వెంకయ్య, మహేందర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# నమిండ్ల కనకయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

వాస్తవం : వరంగల్ ప్రతినిధి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ గొర్రెకుంట గ్రామానికి చెందిన నమిండ్ల కనకయ్య ఇటీవల మృతి చెందగా, శనివారం వారి కుటుంబ సభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కనకయ్య గారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ హయాంలో చెరువుల చెర



(మొదటి పేజీ తరువాయి)

వర్షాకాలంలో చెరువులు నిండకపోవడం, భూగర్భ జలాలు క్షీణించడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయని వివరించింది. చెరువుల పరిరక్షణకు, పునరుద్ధరణ కోసం చిన్న నీటి పారుదలకు ప్రాధాన్యమిచ్చి ఒక ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని సూచించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు ఉన్న అన్ని విధానాలను పునరుద్ధరించి, గొలుసుకట్టు చెరువుల వ్యవస్థను బలోపేతం చేయడం, కఠినమైన నియంత్రణతో ఆక్రమణలను అరికట్టడం వంటి చర్యలు చేపట్టాలని పేర్కొంది. చిన్న నీటి వనరులను పరిరక్షించుకోవడానికి పంచాయతీరాజ్, నీటి వినియోగ సంఘాలకు స్పష్టమైన అధికారాలు, నిధులు ఇవ్వాలని తెలిపింది. చెరువుల పరిరక్షణకు బలమైన చెరువుల పరిరక్షణ కమిటీ(టీపీసీ)లను ఏర్పాటు చేయాలని, ఇందులో చైర్పర్సన్తో కలిపి మొత్తం 12 మంది సభ్యులు ఉండాలని పేర్కొంది. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ద్వారా ప్రధానమంత్రి కృషి సించాయి యోజన-హర్ ఖేత్కో పానీ పథకం అమలవుతోందని, దీని కింద చిన్న నీటి వనరుల మరమ్మతులు, పునరుద్ధరణకు ఆర్థిక సాయాన్ని అందిస్తోందని తెలిపింది. ఈ పథకం ద్వారా 2023-24లో చిన్న రాష్ట్రాలైన అరుణాచల్ప్రదేశ్, హిమాచల్ప్రదేశ్లకు వరుసగా రూ.142 కోట్లు, రూ. 138 కోట్ల చొప్పున కేంద్ర సాయం అందితే.. 2019-2024లో తెలంగాణకు ఎలాంటి నిధులు అందలేదని వెల్లడించింది. ఈ పథకం కింద కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వం నిధులను సాధించాల్సిన అవసర ముందని రైతు కమిషన్ తెలిపింది. రెండేళ్ల కాలంలో రైతు కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు, సర్కారుకు అందించిన సూచనలను సీఎంకు కమిషన్ సభ్యులు వివరించగా.. ఆయన కమిషన్ పనితీరును అభినందించారు.

# జర్నలిస్టులకు అండగా జిల్లా డిసిసి అధ్యక్షుడు అయూబ్



వాస్తవం : వరంగల్ ప్రతినిధి

వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వనం భాస్కర్ ఆరోగ్యం క్షీణించడంతో ప్రస్తుతం హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం శనివారం తెలుసుకున్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ వెంటనే స్పందించారు. వనం భాస్కర్ కి, మెరుగైన వైద్యం అందేలా ప్రత్యేక చొరవ తీసుకొని, ఎల్.ఓ.సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా ఉచిత వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టారు. ఇందుకోసం సంబంధిత అధికారులతో సమన్వయం చేసి ఎల్.ఓ.సీ మంజూరు అయ్యేలా చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ... సీనియర్ జర్నలిస్ట్ వనం భాస్కర్ త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నాను. సమాజానికి సేవలందిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అన్నారు. వరంగల్ తూర్పు జర్నలిస్టులంటే తనకు ఎంతో మమకారం ఉందని, తన ఎదుగుదలకు జర్నలిస్టులు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించారని, అందు కే ఏ జర్నలిస్టుకైనా తన వంతు సహాయ సహకారాలు ఎల్ల ప్పుడూ అందిస్తానని అయూబ్ గారు తెలిపారు. వనం భాస్క ర్ గారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అవసరమైన సహాయం అందిస్తామన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



వాస్తవం : మద్దూరు

చేర్యాల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో చేర్యాల పోలీస్ స్టేషన్ యూత్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ అపూర్వ రెడ్డి హాజరై క్రీడాకారులను, క్రీడాభిమానులను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు, డ్రగ్స్కు బానిస కాకుండా క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. చేర్యాల పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతిరోజూ సుమారు 50 మంది యువత వాలీబాల్ శిక్షణకు వస్తున్నారని తెలిపారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తున్న పీఈటీ తాడేం రమేష్ను ఎస్ఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, యువత తదితరులు పాల్గొన్నారు.





# వైఎస్ జగన్‌కు వెన్నుపోటుదారుడు సజ్జల రామకృష్ణా రెడ్డే

### మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

**మాజీ పార్లమెంట్ సభ్యుడు విజయ సాయిరెడ్డి వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, వైసీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామ కృష్ణారెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పార్టీలో ప్రస్తుతం నంబర్-2 వైఎస్ జగన్, నంబర్-1 సజ్జల రామకృష్ణారెడ్డి అని ఆరోపించారు.**

**అమరావతి :** మాజీ పార్లమెంట్ సభ్యుడు విజయ సాయిరెడ్డి వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, వైసీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామ కృష్ణారెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పార్టీలో ప్రస్తుతం నంబర్-2 వైఎస్ జగన్, నంబర్-1 సజ్జల రామకృష్ణారెడ్డి అని ఆరోపించారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన బహిరంగ లేఖలో అనేక సంచలన, ఆసక్తికర వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. వైఎస్ జగన్‌కు సజ్జల వెన్నుపోటు పొడుస్తూ ఆయనకు తెలవకుండా టీడీపీతో కలిసి ఎలా పని చేయాలో , ఏ కేసులూ లేకుండా ఎలా చేసుకోవాలో అక్కడ ఉన్న కోటరీ నాయకుడికి తెలిసినంత మరెవరికి తెలియదని సజ్జల రామకృష్ణారెడ్డిపై ఆరోపణలు చేశారు. నమ్మక ద్రోహి అంటూ తనపై సజ్జల సోషల్ మీడియాలో దుష్ప్రచార పోస్టులపై విజయ సాయిరెడ్డి స్పందించారు. తాను నమ్మక ద్రోహినే అయితే ఆనాడే సజ్జల మాదిరిగా కాంగ్రెస్‌తో సంది చేసుకుని, సీబీఐ, ఈడీ చార్జిషీట్‌లో నా పేరు లేకుండా చేసుకునేవాడిని, జగన్‌కు నమ్మక స్తుడిని అనే ఒకే ఒక్క కారణంగా జగన్‌గారితో పాటు ప్రతి చార్జిషీట్‌లో నన్ను ఏ-2గా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేర్చిందని అన్నారు. జగన్ 16 నెలలు జైల్లో ఉంటే తనను 15 నెలలు జైల్లో పెట్టారని, నమ్మక ద్రోహం నా రక్తంలో ఉంటే అప్పుడే అప్రూవర్‌గా మారేవాడినని స్పష్టం చేశారు. 2024 ఎన్నికల తరువాత తనకు సంబంధం లేని లిక్కర్ స్కామ్‌లో తనను ఏ-5గా, సీపోర్టు కేసులో ఏ-2గా చేర్చారని తెలిపారు. గడిచిన రెండున్నర ఏళ్ల టీడీపీ పాలనలో సకలశాఖ మంత్రి ( సజ్జల ) పేరు మాత్రం ఇంతవరకు ఏ చార్జిషీట్‌లోనూ లేదని ఆరోపించారు. జగన్‌ను రెండు సంవత్సరాలు నోరు తెరచి ఒక్క మాట మాట్లడలేదని, కోటరీ కారణం గా జరిగిన అవమానాలతో పార్టీ నుంచి బయటక వచ్చానని మరోసారి లేఖలో గుర్తు చేశారు. పార్టీ పెడతా నేంటే తనను విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. నేరుగా గెలి చేందుకే ప్రజాస్వామ్యబద్ధంగా యుద్ధం చేస్తానని, అప్పట్లో ప్రభుత్వాన్ని, ఇప్పుడు పార్టీని కబ్జాచేసి జగన్‌ను రోజు



మోసం చేస్తూ కోవర్ట్ రాజకీయం చేయడం చేత కాదని విజయ సాయిరెడ్డి వెల్లడించారు. జగన్‌ను నమ్మక ద్రోహం చేయలేదు. చేయను. పార్టీలో ఉండి ఎవరు కోవర్టుగా పనిచేస్తున్నారో? ఎవరు నమ్మక ద్రోహం చేస్తున్నారో వైసీపీ కార్యకర్తలు, అభిమానులు ఆలాలోచన చేసుకోవాలని సూచించారు.

# యానాం రేవులో భారీ ధర పలికిన పులసలు

### 1.3 కిలోలకు రూ.31,500 ధర

**ఉభయ గోదావరి జిల్లాల్లో పులస చేపల సీజన్ మొదలైంది. తాజాగా మత్స్యకారుల వలకు చిక్కిన రెండు పులస చేపలు వేలంలో రికార్డు ధర పలికాయి. యానాం రేవులో జరిగిన వేలం పాటలో ఈ రెండు చేపల ను కలిపి ఓ మహిళ ఏకంగా రూ.31,500కు కొను గోలు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మత్స్యకారులకు 1.3 కేజీల బరువున్న రెండు పులస చేపలు చిక్కాయి. వాటికి నిర్వహించిన వేలంలో మత్స్యకార మహిళ పార్వతి పా ల్గొన్నారు. ఒక చేపను రూ. 24,000 కు, మరో చేపను రూ.7,500 కు మొత్తం రూ.31,500కు ఆమె దక్కించు కున్నారు.**

**యానాం :** ఉభయ గోదావరి జిల్లాల్లో పులస చేపల సీజన్ మొదలైంది. తాజాగా మత్స్యకారుల వలకు చిక్కిన రెండు పులస చేపలు వేలంలో రికార్డు ధర పలికాయి. యానాం రేవులో జరిగిన వేలంపాటలో ఈ రెండు చేపల ను కలిపి ఓ మహిళ ఏకంగా రూ.31,500కు కొను గోలు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మత్స్యకారులకు 1.3 కేజీల బరువున్న రెండు పులస చేపలు చిక్కాయి. వాటికి నిర్వహించిన వేలంలో మత్స్యకార మహిళ పార్వతి పా ల్గొన్నారు. ఒక చేపను రూ. 24,000 కు, మరో చేపను రూ.7,500 కు మొత్తం రూ.31,500కు ఆమె దక్కించు కున్నారు.కాగా ఈ ఏడాది మగ పులసకు ఇంత భారీ ధర పలకడం ఇదే తొలిసారని స్థానిక మత్స్య కారులు చెబుతున్నారు. నెల రోజుల క్రితం దొరికిన 1.250 కేజీల పులస రూ.14,000 పలికింది. ఈ ఏడాది వా తావరణ మార్పుల కారణంగా పులసల లభ్యత గణనీ యంగా తగ్గింది. ఎల్‌నినో ప్రభావంతో గోదావరికి వర దలు ఆలస్యం కావడమే ఇందుకు ప్రధాన కారణం. సాధారణంగా జూలై, ఆగస్టు నెలల్లో గోదావరికి ఎర్ర నీరు వచ్చినప్పుడు పులసల రాక మొదలవుతుంది. కానీ ఈసారి వరదలు ఆలస్యం కావడంతో చేపలు చాలా తక్కువగా వలకు చిక్కుతున్నాయి. దాంతో వీటికి డి మా ండ్ పెరిగి వేలంలో భారీ ధరలు పలుకుతున్నాయి. సముద్రంలో ఉండే ఇలస చేప, గుడ్లు పెట్టేందుకు గోదా



వరి ప్రవాహానికి ఎదురీదుతుంది. ఈ క్రమంలోనే అది పులసగా మారుతుంది. దీని రుచి అద్భుతంగా ఉండటం తో తెలుగు రాష్ట్రాలతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు పులస కోసం గోదావరి జిల్లాలకు వస్తుం టారు. అరుదుగా దొరకడం, అమోఘమైన రుచి కారణం గానే దీనికి ఇంతటి డిమాండ్ ఏర్పడింది.

# తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చుకుంటాం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**వాస్తవం ,హైదరాబాద్, ఆగస్టు 29**



తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు (కేకే) నేతృత్వంలో కమిటీ ప్రతినిధి బృందం శనివారం జూబ్లీహిల్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సుదీర్ఘంగా సమావేశ మైంది. ఈ కీలక సమావేశంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎమ్. కోదండరామ్, కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు మోతె శోభన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్ పాల్గొన్నారు. ఇటీవల అమరవీరుల స్మారక చిహ్నం (అమ రదీపం) వేదికగా 13,000 మందికి పైగా ఉద్యమ కారులు, వివిధ జేఏసీలు, ప్రజాసంఘాలు, కవులు, కళా కారులు, మహిళా ఉద్యమకారులతో నిర్వహించిన విస్తృ త స్థాయి సంప్రదింపుల వివరాలను, ఉద్యమకారుల వర్గీ కరణ ముసాయిదా.. వారు సమర్పించిన ప్రధాన విజ్ఞ ప్తుల నివేదికను కమిటీ ముఖ్యమంత్రికి సమర్పించి సమ గ్రంగా వివరించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పం దిస్తూ.. స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణాలను, భవిష్య త్తును పణంగా పెట్టిన తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చు కోవడం, వారి కుటుంబాలకు సేవ చేయడం ఈ ప్రజా ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ముఖ్యమంత్రి పునరు ద్ఘాటించారు. ఉద్యమకారుల గుర్తింపు, సంక్షేమ కసర త్తును ఎక్కడా ఆలస్యం చేయకుండా, అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని కమిటీకి సూచించారు.

#### కమిటీకి పూర్తి సహకారం అందించాలని అధికారులకు ఆదేశాలు..

సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వి. శేషాద్రి, కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, వి.పి. గౌతమ్,ఎస్. శ్రీధర్, ఓఎస్డీలు, ఇతర ఉన్నతాధి కారులకు..ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియకు సంబం ధించిన అధికారిక వెబ్‌సైట్ పోర్టల్ రూపకల్పన, డిజిటల్ దరఖాస్తుల స్వీకరణ, జిల్లాల వారీ సమన్వయం, అవ సరమైన పరిపాలనాపరమైన వనరుల కల్పనలో కమిటీకి పూర్తి స్థాయిలో అధికారిక సహకారాన్ని అందించాలని సీఎం ఆదేశించారు.

#### ముఖ్యమంత్రికి కమిటీ కృతజ్ఞతలు

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ జీవో నెం. 679 ద్వారా కమిటీని ఏర్పాటు చేయడమే కాకుండా.. ఉద్యమకారుల ప్రధాన డిమాండ్లైన 250 గజాల నివాస స్థలాలు, ఆసరా పెన్షన్, హెల్త్ కార్డ్స్, ఆర్టీసీ ఉచిత ప్రయాణం, ఉద్యోగులకు గౌరవ గుర్తింపు తదితర అంశాలపై ఎంతో సానుకూలంగా స్పందించినందుకు ముఖ్యమంత్రికి చైర్మన్ కేకే, కోదండరామ్, శోభన్ రెడ్డి, రాములు నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

**వాస్తవం : చెన్నూరు ఆర్సీ**

మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాలతో కాంగ్రెస్ నాయకుల 20 వేల ఆర్థిక సహాయం మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం అలుగామ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు శుక్రవారం పార్టీ సీనియర్ నాయకులు దుర్గం వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎంబరి సజన్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా 20వేల రూపాయలు అందజేశారు. అలుగామ గ్రామానికి చెందిన నిరుపేద కాంగ్రెస్ నాయకుడు దుర్గం శ్రీనివాస్ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న నాయకులు స్పందించి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దుర్గం శ్రీనివాస్ కుటుంబం మంత్రి వివేక్ వెంకటస్వామి కుటుంబానికి వీరాభిమానులని తెలిపారు. శ్రీనివాస్ మృతి విషయం తెలుసుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు. పేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దుర్గం బ్రహ్మయ్య, సెక్రటరీ పల్లె



సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధులను

# తేలికగా తీసుకోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

పరీక్షలు, చికిత్స అందించాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో మందులు, టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఐఎల్ఐ, స్వైన్‌ఫ్లూ కేసులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఐఎల్ఐ కేసులపై రోజువారీగా పర్యవేక్షించాలని రాజనర్సింహ తెలిపారు. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో సీజనల్ ఇన్‌ఫ్లూయెంజా పూర్తిగా ని యంత్రణలోనే ఉందని మంత్రికి అధికారులు వివరించారు. దోమల నివారణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నిల్వ నీటి తొలగింపు, లార్వా నిర్మూలన, ఫాగింగ్ కొనసాగించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స కంటే.. ముందస్తు నివారణే లక్ష్యమన్నారు. ప్రతి జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల కేసులను ఏమాత్రం తేలికగా తీసుకోవద్దని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు.

### సలాబత్పూర్ అంజన్న స్వామి ఆలయానికి

# భక్తుల పాదయాత్ర



**వాస్తవం : మద్నూర్ :**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో సలాబత్పూర్ ఆలయం వద్దకు శ్రావణమాసం మూడవ శనివారం సందర్భంగా భక్తులు మూడు రాష్ట్రాల సరిహద్దులో గల మద్నూర్ మండలంలోని సలాబత్పూర్ ఆంజనేయ స్వామి ఆలయానికి భక్తులు శనివారం భారీ సంఖ్యలో పాదయాత్రతో చేరుకున్నారు. జుక్కల్ మండలంలోని మాదాపూర్ హంగర్గా గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు భజన కీర్తనలతో దాదాపుగా 25 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టడంతో ఆంజనేయస్వామి ఆలయం భక్తుల సందడితో కిక్కిరిసిపోయింది. అన్నదానాలతో ఆలయ ఆవరణం భక్తులతో సందడిగా కనిపించింది. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ అధికారులు భక్తుల సహాయార్థం ముమ్మర ఏర్పాట్లు చేశారు.

# డివిజన్‌లో యాంటీ లార్వాస్ స్ప్రే

### కార్పొరేటర్ నెలకంటి రాము



**వాస్తవం : గోదావరిఖని, ఆగస్టు, 29.**

రామగుండం కార్పొరేషన్ 38వ, డివిజన్‌లో ప్రజల ఆరోగ్య భద్రత దృశ్య ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ ఇంటి ఆవరణలలో దోమల నివారణకై మరియు ఖాళీ ప్రదేశాలలో యాంటీ లార్వాస్ స్ప్రే చేపించిన కార్పొరేటర్ నెలకంటి రాము ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ చొరవతో డివిజన్‌ని ఆరోగ్యంవంత డివిజన్‌గా మార్చడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు చెత్తాచెదారం నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకుంటూ దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు దోమల వల్ల అనారోగ్యాల బారిన పడకుండా జరిగింది ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని సందర్భంగా కోరారు కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ సాయి కృష, శానిటేషన్ సూపర్వైజర్ యూసఫ్ ,కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు, దాసరి దుర్గారాజ్, బొంత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద భాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి




**వాస్తవం, గోదావరిఖని, ఆగస్ట్ 29:**

రాఖీ పండుగ రోజు సెంటినర్ కాలనీ జేఎన్టీయూ కాలేజ్ ఆవరణలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కాసారపు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శనివారం పరామర్శించారు. స్థానిక గోదావరిఖని గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కాసారపు శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి బాగోగులను తెలుసుకున్నారు. చందర్ తో పాటు పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు నారాయణదాసు మారుతి, దొమ్మేటి వాసు, కోడి రామకృష్ణ, దండే రవి, రామరాజు, కిరణ్, జి కనకరాజు తదితరులు ఉన్నారు.